


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 16 మార్చి 2025 పేజీలు 9


# ప్రమాదాలకు కేరాఫ్..

# ఎన్‌హెచ్65...!

- రోడ్డు విస్తరించినా తగ్గని ప్రమాదాలు
- హయత్ నగర్ పరిధిలోని రహదారిపై నిత్యం యాక్సిడెంట్లు
- రోడ్డు దాటేందుకు ప్రజల ఇబ్బందులు
- పని చేయని సీసీ కెమెరాలు
- వాహనదారులకు యూటర్న్ తిప్పలు
- విజయవాడ హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు శూన్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్‌: రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే ప్రధానమైన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65 ఇప్పుడు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ హైవేను విస్తరించినా యాక్సిడెంట్లు మాత్రం తప్పడం లేదు. విస్తరణ పనులు చేపట్టి ఏండ్లు గడుస్తున్నా ఇంకా కొనసాగుతుండగా, పలుచోట్ల పూర్తవగా, ప్రాబ్లమ్స్ మాత్రం అలాగే ఉన్నాయి. ముఖ్యంగా హయత్ నగర్ డివిజన్, హయత్ నగర్ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్ల మధ్యలో ఉన్న ఈ హైవే పై రోజూ ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోతున్నా, అధికారులు మాత్రం నివారణ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మిగతా 2లో

## రాత్రికిరాత్రే సంపుకోసం రోడ్డుపైనే అక్రమ తవ్వకం



- నల్లా పైపులైన్లు పగిలిపోవడంతో బైట పడిన నిర్వాకం
- బెడిసికొట్టిన కార్ డెకార్స్ వ్యాపారి తతంగం
- విషయం తెలిసి కదిలిన అధికార యంత్రాంగం

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఎవ్వరికీ తెలియకుండా తన షాపు పక్కనే, అదికూడా రోడ్డుపైనే అక్రమంగా సంపు నిర్మించుకోడానికి రాత్రికి రాత్రి పేద్ద గుంత తీసిన ఓ కార్ల డెకార్స్ వ్యాపారి పన్నాగం బెడిసి కొట్టింది. గుట్టు చప్పుడు కాకుండా లాగించేద్దామనుకున్న పని తానొకటి తలిస్తే దైవం ఇంకొకలా తలవడంతో బండారం బట్ట బయలైంది. సంపుకోసం హడా విడిగా తవ్వకాలు చేయడంతో మున్సిపల్ నల్లా పైపులు పగిలిపోయి మిగతా 2లో

## మహమ్మద్ గూడాలో ఇఫ్తార్ విందు

### హాజరైన కవితక్క, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజ కవర్గం లోని మహమ్మద్ గూడాలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంఎల్‌సి కవిత, సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభాతృత్వాన్ని చాటుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాల ప్రజల సహజీవనానికి ప్రతీకని చెప్పారు. ఇఫ్తార్ విందుకు హాజరు కావడం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్దుల్, మునావర్, యువ నేతలు కిషోర్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో పర్యటించిన మధు యాష్కి గౌడ్

- పార్కుల పరిశీలన - సమస్యలు అడిగి తెలుసుకున్న యాష్కి
- జి.ఓ 118 పేరుతో తమను మోసం చేశారు న్యాయం చేయాలన్న కాలనీల వాసులు
- ఓట్ల కోసం మిమ్మల్ని మోసం చేశారు - శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా
- టి. పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో శనివారం టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ యం.పి మధు యాష్కి పర్యటించారు. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ -3లోని హెచ్‌ఎమ్‌డిఎ పార్కు, బిఎన్‌రెడ్డినగర్ కాలనీలోని పార్కులను పరిశీలించారు. వాకర్స్‌ను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమస్యలు విన్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ జీ.వో నెం. 118 ద్వారా తాము మోసపోయామని, భూ ఆక్రమణదారులుగా చూపిస్తూ గత ప్రభుత్వం అప్పటి ప్రజా ప్రతినిధులు మాకు కన్వీయన్స్ డీడ్ ను అందజేశార న్నారు. భవనాల రెగ్యులరరైజేషన్ అని చెప్పి ఖాళీ స్థలాలను రెగ్యులరైజ్ చేశారని, మా భవనాలకు విలువ లేకుండా పోచిందని వాపోయారు. లోన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వాసులకు ఆ ఆస్తిని బదలాయింపు చేయడానికి కూడా వీలు లేకుండా ఉందన్నారు. తమకు ఈ తప్పుల తడక కన్వీయన్స్ డీడ్ వద్దు అని వివరించారు. నిషేదిత జాబితాలో ఉన్నటువంటి 22 ఎ నుంచి తొలగించేలా ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ భూ ఆక్రమణదారుల్లాగా పేర్కొంటు అప్పటి ముఖ్యమంత్రి ఫోటోలు పెట్టి కన్వీయన్స్ డీడ్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. చట్ట ప్రకారం అది ఎక్కడా చెల్లదన్నారు. మిగతా 2లో

# బిఎన్‌రెడ్డినగర్‌లో పర్యటించిన మధు యాష్కి గౌడ్



**మొదటిపేజీ తరువాయి...** రాజకీయ లబ్ది కోసం మునుగోడు ఉప ఎన్నిక కోసం గత ప్రభుత్వం, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హడావుడిగా జి.ఓ నెం 118 తీసుకువచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మిగిలిన వారికి కూడా 118 జి.ఓ ద్వారా మళ్లీ కన్వీయన్స్ డీడ్ లు ఇప్పిస్తామని మరోసారి మోసం చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్‌తో ఇప్పటికే ఈ విషయంపై మాట్లాడడం జరిగిందన్నారు. దిష్టిబొమ్మల్లా మాజీ సియం ఫోటోతో ఉన్న కన్వీనియన్స్ డీడ్ కాకుండా మీరు కష్టపడి కొనుక్కున్న ఆస్తికి పూర్తి హక్కు లభించేలా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వంతో మాట్లాడతానన్నారు. ఇప్పటికే ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, ముఖ్యమంత్రిని కలిసే ముందుగానే కాలనీ సంక్షేమ సంఘాలు, అధికారులతో కలిసి పరిష్కారం కోసం ఒక నివేదికను రూపొందిద్దాం అన్నారు. కొందరి నాయకుల్లాగా మంత్రిని, ముఖ్యమంత్రిని కలిసి ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవడం తనకు ఇష్టం ఉండదని, పరిష్కారం దిశగా ఈ విషయంపై కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పార్కులు రోజు తెరుచుకొని ఉంటాయి

బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ -3 కాలనీలో హెచ్‌ఎమ్‌డిఏ నిర్మించిన పార్కును బిఎన్‌రెడ్డినగర్ ఆడిటోరియం వద్ద ఉన్న పార్క్‌ను మధు యాష్కి సందర్శించి వినియోగించుకుంటున్న తీరును తెలుసుకున్నారు. తాళాలు వేసి ఇబ్బందులు పెడుతున్నారా అని అడగగా అలా ఏమీ లేదని, రోజూ పార్కుల్లో వాకింగ్ చేసుకుంటున్నట్లు వివరించారు. పార్కులను తెరవడం లేదంటు ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడడం విడ్డూరం అన్నారు. వాటిని అధికారికంగా ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సూచన మేరకు మంత్రి, ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని అన్నారు. ప్రారంభోత్సవం చేసినా, కొంత ఆలస్యమయినా ప్రజల వినియోగానికి ఎక్కడ ఇబ్బందులు లేవని పార్కుల్లో స్వేచ్ఛగా ప్రజలు రోజూ వినియోగించుకుంటున్నారన్నారు. హెచ్‌ఎమ్‌డిఏ పార్కులో మిగిలి పోయిన అభివృద్ధి పనులకు సంబందించి హెచ్‌ఎమ్‌డిఏ అధికారులు నిజాముద్దిన్, సత్యానారాయణమ్మ లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, అశోక్, సత్యానారాయణ, నాయకులు శ్రీ పాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు గణేష్‌రెడ్డి, రామక్రిష్టారెడ్డి, వినయ్‌పటేల్, చంద్రశేఖర్‌రెడ్డి, స్వర్ణమాధవి, కె.వి.యన్ రెడ్డి, వింజమూరి శ్రావణ్‌రెడ్డి, శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులు పురుషోత్తమ్‌రెడ్డి, ధన్‌రాజ్, ప్రదీప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ః15 వి పురం-2,3లలో లలో ఉన్నాయి. 2లో సమావేశంలో మాట్లాడుతున్న మదు యాష్కి గౌడ్, 3లో పార్కును పరిశీలిస్తున్న యాష్కి.....

# రాత్రికిరాత్రే సంపుకోసం రోడ్డుపైనే అక్రమ తవ్వకం



**మొదటిపేజీ తరువాయి...** గుట్టు కాస్తా రట్టయింది. మధురానగర్ కాలనీ జి-బ్లాకులో (జీ-64 వద్ద) శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న తతంగమిది. వివరాలలోకి వెళితే...వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కృష్ణకాంత్ పార్కు సమీపంలో మున్సిపల్ వార్డు కార్యాలయం ఎదురుగా ఓ కార్ల డెకార్స్ షోరూమ్ ఉంది. ఆ షాపు ఉన్న భవనం సెల్లార్ ఇతర అవసరాలకు, గ్రౌండ్ ఫ్లోర్ వ్యాపార సముదాయాలకు, పై రెండస్తులు, ప్రైవేటు వసతి గృహాలకు అద్దెకివ్వడంతో నీటిని నిల్వ చేసుకోడానికి కావాల్సిన సంపుకోసం స్థలం లేకుండా పోయింది. దీంతో కార్ల షోరూమ్‌కు వచ్చే కార్ల వాషింగ్ కోసం నీటి అవసరం, అంతేగాక సంపు నిర్మాణం కూడా తప్పనిసరి అని తలచిన వ్యాపారి ఇందుకోసం షోరూమ్ పక్కనే సంపు నిర్మించుకోవాలనుకున్నాడు. దీంతో షాపు పక్కనున్న రోడ్డుపైనే ఎవ్వరికీ తెలియకుడా శుక్రవారం రాత్రికిరాత్రి జేసీబీతో పేద్ద గుంత తీయించారని స్థానికులు పేర్కొంటున్నారు. అంతేగాక అక్రమంగా నల్లా కనెక్షన్ కూడా తీసుకోవాలని చేసిన ప్రయత్నించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో హడావుడిగా చేసిన తవ్వకాల్లో మున్సిపల్ నల్లా పైపులన్నీ (కాలనీకి సరఫరా అయ్యే తాగునీటి పైపులు) పగిలిపోయి నీరంతా రోడ్డుమీద ఏరులా పారిందని, దీంతో గుంతలో నిండిపోయిన నీటిని తోడించడానికి మోటార్లు బిగించి ఆ నీటిని డ్రైనేజే మ్యాన్ హోల్‌లోకి వదిలారని స్థానికులు తెలిపారు. ఈ తతంగమంతా జరిగేటప్పటికి శనివారం తెల్లవారిందని, దీంతో విషయం కాస్తా బైటికి పొక్కి వాటర్ వర్క్స్ అధికారులు రంగంలోకి దిగారని వారు తెలిపారు. ఈ నిర్వాకాన్ని శనివారం ఉదయం స్వయంగా వచ్చి పరిశీలించిన మేనేజర్ నామ మాత్రపు ఫైన్ వేసి వెళ్లిపోయారని స్థానికులు వాపోయారు. అంతేగాక శనివారం మధురానగర్ జీ-బ్లాకు వాసులకు తాగునీరు సరఫరా కావాల్సి ఉండగా దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘన కార్యమంతా మున్సిపల్ వార్డు కార్యాలయం ఎదురుగానే జరిగినా ఆలస్యంగా మేలుకొన్న మున్సిపల్ అధికారులు తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏదేమైనా ఇదంతా చూస్తుంటే "చెడపకురా చెడేవు" అనే సామెత గుర్తొస్తుందని కాలనీ వాసులు పేర్కొనడం గమనార్హం.

# ప్రమాదాలకు కేరాఫ్.. ఎన్‌హెచ్65...!







**మొదటిపేజీ తరువాయి...** రోడ్డు దాటేందుకు ఇబ్బందులు..

విజయవాడ హైవేను సిక్స్ లైన్స్ రోడ్డుగా విస్తరణ చేపట్టారు. ఎల్బీనగర్ నుంచి విస్తరణ పనులు పూర్తి చేసినా అక్కడక్కడ మిగిలి ఉన్న పనులు కూడా చివరి దశకు వచ్చాయి. కానీ, హయత్ నగర్ డివిజన్, మన్సూరాబాద్ డివిజన్ల మధ్యలో ఉన్న హైవే పనులు పూర్తి కాగా, ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బందిగా మారింది. రెండు వైపులా ఐరన్ రాడ్లను ఏర్పాటు చేసినా ప్రజలు రోడ్డు క్రాస్ చేసేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ఐరన్ రాడ్లను దూకుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పలుచోట్ల ఐరన్ రాడ్ల మధ్య గ్యాప్ వదిలినా జీబ్రా క్రాస్ లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో వేగంగా వస్తున్న వాహనాలతో ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారు. ముఖ్యంగా హయత్ నగర్ పరిధిలోని భాగ్యలత కాలనీ బస్టాప్ వద్ద, హయత్ నగర్ కృష్ణవేణి ఆస్పత్రి బస్టాప్ వద్ద ఐరన్ రాడ్ల మధ్య గ్యాప్ వదలడంతో ప్రజలు ఆ ప్రాంతంలో ఎక్కువగా రోడ్డు క్రాస్ చేస్తున్నారు. కానీ, ఇక్కడ జీబ్రా క్రాస్ లైన్లు లేకపోవడంతో హైవేపై వేగంగా వెళ్తున్న వాహనాల నుంచి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

పదుల సంఖ్యలో ప్రమాదాలు..

హయత్ నగర్ పరిధిలోని విజయవాడ హైవే పై 2025 ఏడాదిలో ఇప్పటి వరకు దాదాపు 20కి పైగా ప్రమాదాలు జరిగి, ఆరుగురు ప్రాణాలు విడిచారు. ముఖ్యంగా హయత్ నగర్ కృష్ణవేణి ఆస్పత్రి వద్ద వేర్వేరుగా జరిగిన రెండు బైక్ ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. సంగం హోటల్ వద్ద ఐరన్ రాడ్లపై నుంచి దూకి రోడ్డు క్రాస్ చేస్తుండగా ఒకరు, పెద్దఅంబర్‌పేట్ ఫ్లైఓవర్ దగ్గర ఒకరు యాక్సిడెంట్లో మృతి చెందారు. హయత్ నగర్ ఆయాన్ డిజిటల్ వద్ద పరీక్ష రాసి వస్తుండగా ఓ విద్యార్థి రోడ్డు క్రాస్ చేసే క్రమంలో ప్రమాదానికి గురై మృతి చెందాడు. శుక్రవారం సైతం ఓ వ్యక్తి ఆటోనగర్ లో విధులు ముగించుకుని వెళ్తుండగా ప్రమాదానికి గురై చనిపోయాడు.

వాహనాదారులకు యూటర్న్ సమస్య..

హయత్ నగర్ పరిధిలో ఉన్న హైవే రహదారిపై వాహనదారులకు యూటర్న్ సమస్యగా మారింది. ముఖ్యంగా ఆటో నగర్ నుంచి వచ్చే వాహదారులు మధ్యలో ఎక్కడా యూటర్న్ లేకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వచ్చే వరకు యూటర్న్ లేకపోవడం ఇబ్బందిగా మారింది. అదేవిధంగా హయత్ నగర్ నుంచి ఆదమరచి కొంచెం ముందుకు వెళ్లినా యూటర్న్ కోసం ఆటోనగర్ రావాల్సిందే. దీంతో ఈ రెండు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ ఎక్కువవుతుంది. ఉదయం వేళల్లో ఈ సమస్య ఎక్కువ కావడంతో విద్యార్థులకు కూడా ఇబ్బందిగా మారి ఆలస్యంగా విద్యాలయాలకు చేరుతున్నారు. హైవే బవార్చి వద్ద యూటర్న్ తీసుకుని అన్మగల్ హయత్ నగర్ వెళ్లేందుకు అక్కడ కూడా వన్‌వే చేపట్టడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదర్కొంటున్నారు.

పని చేయని సీసీ కెమెరాలు..

విజయవాడ హైవే అంటేనే రద్దీకి మారుపేరుగా మారిపోయింది. అలాంటి హైవేపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అదేవిధంగా ఈ రహదారిపై ఇప్పటి వరకు పదుల సంఖ్యలో గంజాయి తరలిస్తున్న వాహనాలను పోలీసులు పట్టుకున్న ఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి ఈ హైవే రహదారిపై సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసిన కొందరు ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇంత పెద్ద హైవేపై కెమెరాలు పని చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రెప్పపాటులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ఈ కాలంలో కెమెరాలు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, మరిన్ని కెమెరాలు ఏర్పాటు ఉన్నవాటిని పని చేస్తున్నాయా లేదా అని చూడాని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ హైవేపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి నివారణ చర్యలు చేపట్టాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, జీబ్రా క్రాస్ లైన్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీకి చెందిన మెగావత్ శ్రీను, సనావత్ రాము తోడూరు గ్రామం సింగపూర్ రోడ్ లో ఏడు గంటల రేషన్ బియ్యా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. బియ్యం, ఒక ఆటోను ఫీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

# వాటర్ ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి

మియాపూర్,మేజర్ న్యూస్ : వాటర్ ట్యాంకర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు మియాపూర్ ఇన్స్పెక్టర్,మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరుకు చెందిన మాల్యాద్రి గత కొన్ని సంవత్సరాలుగా మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి జయనగర్, కూకట్ పల్లిలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం రోజు రాత్రి 8 గంటల సమయంలో మియాపూర్ మయూరి నగర్ గోకరాజు రంగరాజు కాలేజీ వైపు వెళ్తుండగా అటువైపు గా వస్తున్న వాటర్ ట్యాంకర్ అతడిని ఢీకొట్టడంతో బలంగా గాయాలైన మాల్యాద్రి అక్కడికక్కడే మృతి చెందాడు.విషయాలు తెలుసుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతుడి కొడుకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దక్షిణాదిపై ఉత్తరాది హిందీ బాషను రుద్దే ప్రయత్నాలను కేంద్రం విరమించుకోవాలి : దళిత బహుజన పార్టీ




హైదరాబాద్ / మేజర్ న్యూస్ :ఉత్తరాది రాజకీయ హిందీ ఆధిపత్యాన్ని అడ్డుకోకపోతే, దక్షిణాది రాష్ట్రాలకు బానిసత్వం తప్పదని, దళిత బహుజన పార్టీ, జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు.శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దక్షిణాది ద్రావిడ ఉద్యమానికి ప్రధాన కేంద్రం గా ఉన్న తమిళనాడు ప్రజలను అనాగరికులు అంటూ పార్లమెంట్లో ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి వీరేంద్ర ప్రధాన్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హిందీ భాషను బలవంతంగా దక్షిణాది రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ప్రతి రాష్ట్రానికి మాతృభాష ఉంటుందని దాని తర్వాతే, అంతర్జాతీయ స్థాయిలో ఇంగ్లీషు రెండో భాషగా చలామణిలో ఉందన్నారు. ఉత్తరాది రాజకీయాధిపత్యం భాష హిందీని బలవంతంగా రుద్దడం వల్ల దేశంలో25 ప్రాంతీయ భాషలు ఉనికి కోల్పోయాయని గుర్తు చేశారు. దేశానికి జాతీయ ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాల నుండి 50 శాతం వరకు కేంద్రానికి ఆదాయం వస్తుందని, దక్షిణాది రాష్ట్రాలకు ఐదు శాతం నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలోని బిజెపి ఎన్డీఏ నిధులు కేటాయించకుండా తీవ్ర వివక్షత చూపుతున్నారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి కాషాయ ఉత్తరాది ఆధిపత్యాన్ని వారి దోపిడీని ప్రశ్నిస్తున్న తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ పై అవమానకర వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. ఎన్డీఏకు రాజకీయ బ్రోకర్ లుగా ఉన్న తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు

టిడిపి జనసేన పార్టీలు తెలంగాణలోని బిజెపి ఓబిసి విభాగం జాతీయ అధ్యక్షులు ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ తదితరులు తమిళ ప్రజల ఆత్మ గౌరవానికి. వారి మాతృభాష కు వ్యతిరేకంగా వాక్యలు చేయడం సరైనది కాదన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుండి కేంద్రానికి చెల్లించే వేలాది పోట్లాది రూపాయల పనులతోనే ఉత్తర భారతదేశం మనుగడ సాధిస్తుందని తెలిపారు. వీరి గుత్తాధిపత్యం దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్నందున. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రకటించిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు హైదరాబాద్ కేంద్రం గా దేశానికి రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలని ఫెడరల్ రాజ్యాంగ భావనను రాష్ట్రాల అధికారాలను రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దక్షిణాది ప్రాంతాన్ని అస్తిత్వం నిలబడాలంటే కచ్చితంగా హైదరాబాదును దేశానికి రెండో రాజధానిగా ఏర్పాటు చేయాలన్నారు. భాగంగా హైదరాబాదులో సుప్రీం కోర్టు దక్షిణాది బెంచ్ ఏర్పాటు చేయాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని పార్టీలు ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, ద్రావిడ ఉద్యమం కు కేంద్రంగా ఉన్న తమిళ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వం వల్లే ఉత్తరాది ఆధిపత్యాన్ని కొంతమేరకైనా నిలువరించగలుగుతున్నారని, దక్షిణాది రాష్ట్రాల ఆత్మగౌరం గళం బలంగా వినిపిస్తున్నారని తమిళ సీఎం స్టాలిన్ ని కృష్ణ స్వరూప్ అభినందించారు. తమిళ జాతి ఆత్మగౌరవ పోరాటానికి. భాషా పరిరక్షణ ఉద్యమానికి దళిత బహుజన పార్టీ మద్దతు తెలియజేస్తుద న్నారు. కార్యక్రమంలో, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోలి నరేష్. గ్రేటర్ అధ్యక్షులు మద్దిల ప్రవీణ్ కుమార్. మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య. మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాసులు. తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జేఎన్ రావు. హైదరాబాద్ అధ్యక్షులు అక్కి దాసు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేరికలు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, అతని సహచరులు బిజెపిలో చేరారు. శనివారం నగర పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో బిజెపి పార్టీనే ప్రధాన ప్రత్యామ్నాయ పార్టీ అని అన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైనందున ప్రజలు బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశంలో సుస్థిర పాలన కొనసాగుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ , బిజెపి డివిజన్ అధ్యక్షుడు కే నర్సింగ్ ముదిరాజ్ , జాయింట్ కన్వీనర్ కే నరహరి , నర్సింగ్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రోడ్డులో ఫార్మసీ హబ్ ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం గణేష్ టెంపుల్ – రైతు బజార్ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ హబ్ను బిఎన్రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాదిని ఎంచుకోవడం ద్వారా ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఫార్మసీ హబ్ నాణ్యమైన మందులను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఫార్మసీ హబ్ పేరు ప్రఖ్యాతలు సాధించాలని సూచించారు.వనస్థలిపురం పరిసర ప్రాంత కాలనీల వాసులకు నాణ్యమైన మందులను సరసమైన ధరలకు అందించాలనే సంకల్పంతో ఫార్మసీ హబ్ను ప్రారంభించామని నిర్వాహకులు ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర యువజన విభాగం నాయకులు సాయికుమార్ సూర్యవంశీ, కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు నిమ్మల గిరీష్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రినగర్ ఫేస్ –2 లో సమస్యలు పరిష్కరించండి

## కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కాలనీ వాసుల వినతి



వనస్థలిపురం, మేజర్న్యూస్ః బిఎన్రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ కాలనీ ఫేస్ –2 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పో రేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని కోరారు. కాలనీలో కరెంటు స్థంభాలు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్స్, కాలనీలోకి ప్రవేశం మార్గం కోసం సాహెబ్నగర్ శ్మశాన వాటిక కరెంట్ ఆఫీస్ వద్ద నుంచి గాయత్రినగర్ ఫేస్ –4 వరకు భూగర్భ డ్రైనేజీ పూర్వయినందున నూతన రోడ్డు నిర్మించాలని కాలనీ వాసులు కార్పోరేటర్కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్కుమార్, ట్రెజరర్ శాంతి శ్రీ, అడ్వైజర్ రామక్రిష్ణ, శ్రీ రాములు తదితరులు ఉన్నారు.

# శ్రీకృష్ణరాయబారం పద్య నాటక ప్రదర్శన..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః తెలంగాణ ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రపంచరంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకృష్ణరాయబారం పద్య నాటకాన్ని ప్రదర్శించారు. జీపీఎల్ మీడియా( కేపీహెచ్బీ) ఈ పద్యనాటకాన్ని ప్రదర్శించారు.భారత్ వికాస్ పరిషత్ వేదికపై ఈ నాటక ప్రదర్శన జరిగింది. శ్రీతిరుపతి వేంకట కవులు రచించిన ఈ నాటకంలోని ఉపప్లావ్యము ఘట్టాన్ని ప్రదర్శించారు.మన్నె సర్వేశ్వరరావు(శ్రీకృష్ణుడు), ఎస్.ఎర్రిస్వామి చౌదరి( అర్జునుడు), బి.నారాయణస్వామి( ధర్మరాజు),సురేష్కుమార్(భీముడు), రాంమోహన్రావు(నకులుడు), బిఎల్ శ్రీరాం(సహదేవుడు), సాయిలక్ష్మి చాగంటి( ద్రౌపది)–నంది అవార్డు గ్రహీత పాత్రధారులు.డా.నామా చంద్రబాబు నాయుడు సంగీత సహకారాన్ని అందించారు. టి.వీరబ్రహ్మం(డోలక్), బి.పరమేశ్ (ఆహార్యం), రఘు(రంగాలంకరణ), అన్యం రామాంజనేయులు(పర్యవే క్షణ) అందించారు.జీపీఎల్ మీడియా అధ్యక్షురాలు సాయిలక్ష్మి చాగంటి,ఉపాధ్యక్షులు ఇందుకూరి మనోహర్రాజు సిద్ధాంతి ఈ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

# అంజని కుమార్కి సత్కారం. ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రగతి మహిళ సామాజిక సాహిత్య కల్చరల్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని కళా భారతి సిటీ కల్చరల్ సెంటర్ లో ఈ వేడుక జరిగింది.సిటీ స్మాల్ కాజెస్ కోర్టు సీనియర్ సూపరెండెంట్ అంజనీకుమారికి సరోజినీ నాయుడు అవార్డను ప్రధానం చేశారు.మౌనశ్రీ మల్లిక్ బీ విశ్వేశ్వర్ రావు సాహితీవేత్త బీ గైనకాలిజిస్ట్ సుజాత బీ గాయని భువన బీ నాగ శివ రాం బీ ఆర్గనైజర్ కొండ రవీంద్ర బీ జ్యోతి పాల్గొన్నారు.రాధారాణి బీ రాధ బీశారదాబీ జర్నలిస్ట్ ప్రవీణ్ బీ పురస్కారాలు అందుకున్నారు.శంకర నారాయణ బీపసునూరి శ్రీనివాస్ బీ సుధ పాల్గొన్నారు.

# సిరిస్వామి,శివకుమారిల సేవ గొప్పది!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : సిరిశక్తి మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీ(మాసబ్ ట్యాంక్)లో ముగిసింది. కేంద్రసాహిత్య అకాడమీ తెలుగు శాఖ కన్వీనర్ డా.మృణాళిని, స్టోరీ టెల్లర్ రజితారెడ్డి, కేంద్రసాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ తదితరులు ముగింపు సభలో పాల్గొన్నారు. ఆర్టిస్టులను అభినందించారు. సిరిస్వామి,శివకుమారి నిర్వాహకులను ప్రశంసించారు. మిమిక్రీ వేణుగోపాల్ ధ్వన్యానుకరణ సమ్మోహనపరిచింది.

# నేడు రైతు బజార్ బ్యాంబ్ ట్రీ పార్క్ వద్ద మెగా రక్త దాన శిబిరం

- హాజరవుతున్న ప్రజా ప్రతినిధులు, రక్త దాతలు
- రక్తదానం చేద్దాం – ప్రాణదాతలుగా నిలుద్దాం
- రక్త దాతలకు విజ్ఞప్తి చేసిన సామాజిక కార్యకర్త చేపూరి శంకర్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతలసేమియా బాధితుల కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదీ ఆదివారం ఉదయం వనస్థలిపురం రైతు బజార్ దగ్గరలోని బ్యాంబ్ ట్రీ పార్క్ లో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్రెడ్డితో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారని యువత, రక్త దాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ కోరారు. తలసేమియా ద్వారా దేశంలో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని, రక్త అందక ఎంతో మంది ప్రాణాలు విడుస్తున్నారని అలాంటి వారి కోసం రక్త దానం చేసి ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం ఉంటుందని దాతలు హాజరై రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని శంకర్ విజ్ఞప్తి చేశారు.



కా న్షీ రాం జయంతి కళా మండలి ధాత్రి కళాంజలి ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతి వేడుకలు రోజంతా రవీంద్ర భారతి లోఘనంగా జరిగాయి.మాస్టర్జీ ఈ వేడుకలను నిర్వహించారు : ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## నాంపల్లి మండలంలోని 9 ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల కోసం స్వయం అభ్యసన కేంద్రాల ప్రారంభోత్సవం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఎక్స్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులలోని వెనుకబడిన విద్యార్థులకోసం ,అదే ప్రాంగణంలోఉన్న ఉన్నత పాఠశాలలోని కంప్యూటర్లను వినియోగించుకుని ఏ-1 ఆధారిత సాఫ్ట్‌వేర్ సహకారంతో విద్యార్థుల స్వయం అభ్యసనతో వారిని "సి" గ్రేడ్‌నుంచి బి గ్రేడ్,ఏ గ్రేడ్‌ల వారిగా తగిన అభ్యసనంద్వారా వారిని మరింత ముందుకు తీసుకురావడానికి కోసం శనివారం నాంపల్లి మండలంలోని తొమ్మిది ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రాలను నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ అధికారి బానోత్ వేంకటేశ్వర్లు,జోన్ డిప్యూటీ ఐఓస్ డా. జి.వి.గుప్తాలు లాంఛనంగా ప్రారంభించారు. ఇసామియాబజార్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్,నయాబజార్ ప్రైమరీ స్కూల్,కుచి చిరాగ్ అలీ స్కూల్,జి.ఎం.పి.ఎస్. ఆలియా స్కూల్,జి.జి.పి.ఎస్.మహబూబీయా స్కూల్,జి.పి.ఎస్.గాంధీ భవన్ స్కూల్,జి.పి.ఎస్.మెజంజాహీ మార్కెట్ స్కూల్,జి.పి.ఎస్. కుంట రోడ్డు స్కూల్,జి.బి.పి.ఎస్. సుల్తాన్‌బజార్ స్కూల్‌లో ఈ కేంద్రాలు బి. వేంకటేశ్వర్లు, డా. జి.వి.గుప్తా,లతీఫ్ ఖాన్,కె.శ్రీరామ శాస్త్రి,శశికళల పర్యవేక్షణలో ఈ కేంద్రాలు పనిచేస్తాయి.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడ మేస్త్రి నగర్(బి)లో 55 లక్షలతో, సుభాష్ చంద్రబోస్ నగర్(బి)లో 60 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి వారి మంచినీటి, డ్రైనేజ్, శానిటైజింగ్ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొబ్బరికాయలకే పరిమితమైన పనులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకున్నాయి అన్నారు. నియోజకవర్గంలో ఆయా కాలనీలలో ఉన్న మంచినీటి, డ్రైనేజీ, శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు చొరువతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఆరిఫ్, జాంగిర్ హుస్సేన్, ఆంజనేయులు, నవీన్, బలరాం, యాదగిరి, కొండయ్య, గుండమ్మ, చాంద్ భాయ్, హైదర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారీగా మియాపూర్ డివిజన్ అభివృద్ధి చేస్తున్నాం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీల మైనార్టీ నాయకులు, హెచ్‌ఎంటి కాలనీలోని రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆయా కాలనీలు, అపార్ట్‌మెంట్లలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ, మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని, మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మైనార్టీ నాయకులు మోహిన్,యధుల్ల, కాజా, ఇబ్రహీం, భాష, మక్బూల్, మహిబు, అజీమ్, స్థానిక నాయకులు రాజు గౌడ్, విజయ్, పాండు, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు సుధీర్, ప్రకాష్,సంతోష్ రాయ్, మహేష్, వెంకటేష్, చిట్టిబాబు,చెన్నకేశవ, శర్మ,శివ, రామకృష్ణ, సంతోష్, సంపత్ రావు, విద్య సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నోరి సత్యమూర్తి 60వ పుట్టినరోజు వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి జన్మదిన వేడుక ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. వెంకటేశ్వర నగర్ కాలనీలో తన మిత్రులు, శ్రేయోభిలాషుల ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈరోజు నోరి సత్యమూర్తి 60వ పుట్టినరోజు కావడంతో, కాలనీ వాసులు అందరూ పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, రాము, ప్రసాద్, హరికిషన్, రవి, రామకృష్ణ, జగదీష్, కాలనీ మహిళలు సునీత, గీత, కృష్ణవేణి, స్వరూప, భాను, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దాసరి రోహిత్ కుమార్ యాదవ్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

**అభినందించిన బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:కర్ణాటక రాష్ట్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి రోహిత్ కుమార్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. శనివారం దావనగిరి లో ఎస్.బి.ఐ ప్రాంతీయ కార్యాలయంలో ఎస్.బి.ఐ బ్యాంక్ అధికారులు దాసరి రోహిత్ కుమార్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు అందజేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న రోహిత్ కుమార్ యాదవ్‌ను బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి జఅయ్ కుమార్ యాదవ్ అభినందన లు తెలిపారు. రోహిత్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దాసరి రోహిత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగి అవార్డును ఇచ్చిన ఎస్.బి.ఐ బ్యాంక్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదానికి గురైన కార్యకర్తను పరామర్శించిన మాజీ కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: బిఆర్‌ఎస్ సీనియర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు కేకేఎల్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సూచన మేరకు మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి కేకేను పరామర్శించారు. అధైర్య పడవద్దు అని ఆయనకు ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి ట్రీట్మెంట్ పై సారా తీశారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జాఫర్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించిన బి.జె.పి.నేత దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: కార్వాన్ జాఫర్‌గూడలోని అన్నపూర్ణ టెంపుల్ సమీపంలోగల జాఫర్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం సైన్స్ ఏగ్జిబిషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని,విద్యార్థుల చేతులమీదుగా తయారుచేసిన పలు సైన్స్ స్టాళ్ళను ప్రత్యేకంగా తిలకించి,విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,టీచర్లు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణరాయబారం పద్య నాటకాన్ని ప్రదర్శించారు. జీపీఎల్ మీడియాభారత్ వికాస్ పరిషత్ వేదికపై ఈ నాటికను ప్రదర్శించింది. డా. నామా చంద్రబాబు నాయుడు సంగీత సహకారాన్ని అందించారు.జీపీఎల్ మీడియా అధ్యక్షురాలు సాయిలక్ష్మి చాగంటి,ఉపాధ్యక్షులు ఇందుకూరి మనోహర్‌రాజు సిద్ధాంతి ఈ వేడుకను సమన్వయం చేసారు.: ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్‌న్యూస్‌:

# డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్
- జలమండలి ఎండి అశోక్ రెడ్డికి, కార్పొరేటర్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీల నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె , జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మౌలాలి డివిజన్ లో డ్రైనేజీ నిర్మాణ పనులకు గత కొన్ని సంవ త్సరాలుగా నిధులు కేటాయించడం లేదని తెలిపారు. పీబీ సూర్యానగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక కాలనీవాసులు ఏంతో ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను కార్పొరేటర్, ఎండి దృష్టికి తీసుకుని వెళ్లారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా డ్రైనేజీ పైపులు లేవని, అంతేకాకుండా సంతోషిమా నగర్, సుధానగర్, ఆఫీసర్స్ కాలనీ, నెహ్రూ నగర్, హనుమాన్ నగర్ తదితర కాలనీలలో కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని చెప్పా రు. గతంలో కూడా ఈ సమస్య గురించి జలమండలి ఎండి దృష్టికి తీసుకుని వచ్చినా కూడా పరిష్కారం కాలేదని వాపోయా రు. ఇకనైనా నిధులు కేటాయించి డ్రైనేజీ సమస్యని పరిష్కారం చేయాలని కార్పొరేటర్ కోరారు. దీనికి ఎండి అశోక్ రెడ్డి సానుకూ లంగా స్పందించారని, త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో కొత్త స్టోర్‌ను ప్రారంభించిన షాపర్స్ స్టాప్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం ఫ్యాషన్, బ్యూటీ, గిఫ్టింగ్ స్టోర్ అయిన షాపర్స్ స్టాప్, హైదరాబాద్‌లోని సుచిత్రలో తన తాజా స్టోర్‌ను ప్రారంభించింది. ఈ కొత్త స్టోర్ నగర వినియోగదారులకు ప్రీమియం బ్రాండ్లు, తాజా ఫ్యాషన్ ధోరణులు, బ్యూటీ ఉత్పత్తులు, గడియారాలు, బ్యాగులు, బహుమతులతో విస్తృతమైన ఎంపికను అందించనుంది. షాపర్స్ స్టాప్ కొత్త స్టోర్‌లో 500కి పైగా ప్రీమియం బ్రాండ్ల ఉత్పత్తులు లభిస్తాయి. వినియోగదారులు అంతర్జాతీయ మరియు దేశీయ బ్రాండ్లలో ప్రడా, వెర్సాచీ, ఆర్మానీ ఎక్స్ఛేంజ్, టామీ హిల్ఫిగర్, వేరో మోడా, కాల్విన్ క్లైన్, రే-బాన్, బాస్ వంటి ప్రఖ్యాత బ్రాండ్లను కొనుగోలు చేయవచ్చు షాపింగ్ అనుభవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు, స్టోర్‌లో పర్సనల్ షాపర్స్, ప్రత్యేక షాపింగ్ లౌంజ్, బ్యూటీ మేకోవర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. షాపర్స్ స్టాప్ ఫస్ట్ సిటిజన్స్ క్లబ్ ద్వారా లాయల్టీ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు, రివార్డ్స్ లభిస్తాయి. ఈ సందర్భంగా షాపర్స్ స్టాప్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ కవింద్ర మిశ్రా మాట్లాడుతూ…"హైదరాబాద్ మా కోసం చాలా ముఖ్యమైన మార్కెట్. వినియోగదారుల అవసరాలను గుర్తించి, వారికి ఉత్తమమైన షాపింగ్ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. సుచిత్ర స్టోర్ ద్వారా ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల విస్తృత శ్రేణిని అందుబాటులోకి తీసుకొచ్చాం." అని పేర్కొన్నారు. షాపర్స్ స్టాప్ హైదరాబాద్‌లోని వినియోగదారులను ప్రేమియం ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులను ఒకేచోట అనుభవించేందుకు ఆహ్వానిస్తోంది.

# వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### -ఆస్రా (అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) ప్రతినిధులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వినియోగదారుల హక్కుల చట్టం వచ్చి 35 సంవత్సరాల గడుస్తున్న, చట్టంపై ప్రజలకు అవగాహన లేదని, ప్రభుత్వం చొరువ తీసుకొని అవగాహన కల్పించాలని ఆస్రా (అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్) కోరింది. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ , ప్రెస్ క్లబ్ లో ఆస్రా ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ను పురస్కరించుకొని ఆస్రా ఫౌండర్ , సుప్రీం కోర్ట్ సీనియర్ అడ్వకేట్, హబీబ్ సుల్తాన్ అలీ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు… సంస్థ ప్రారంభమైన నుంచి ఇప్పటివరకు ఎన్నో కేసులు పరిష్కరించామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వినియోగదారుల పరిరక్షణ చట్టాల అమలును మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వ్యాపార సంస్థలు, పాలకులు, వినియోగదారులు కలిసికట్టుగా న్యాయమైన మార్కెట్ వాతావరణాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత కూడా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్‌లు , ప్రచారాలు ప్రభుత్వం నిర్వహించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార విధానం, వినియోగదారుల కోర్టుల్లో




వేగంగా వివాద పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటల్ వినియోగదారుల రక్షణ, ఆన్‌లైన్ మోసాలను నివారించడం, డేటా భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ ఎన్. వెంకటేష్ గుప్త, నేషనల్ లీగల్ కో- ఆర్డినేటర్స్ అడ్వకేట్ హరీకుమార్, అడ్వకేట్ శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేష్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీధన్య, పీఆర్ఓ ప్రశాంత్, హైదరాబాద్ మాజీ మెంబెర్ కైలాష్, బీఎన్ఎస్ రాజు, రంజిత్ కుమార్, స్టేట్ మెంబెర్ ప్రవీణ, మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## నాలా పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్ లో శనివారం కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా నాలా పను లను ఆయన పరిశీలించారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీ కనెక్షన్స్ ఇవ్వాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. ఏపుగా పెరిగి తీగల పైకి వస్తున్న చెట్ల కొమ్మ లను ట్రిమ్మింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, నర్సింహా,ప్రదీప్, నాని, చారీ, విజయ్, మహేందర్, పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత 2025 అవార్డుకు ఎంపికైన ఎన్ టి ఎఫ్- రాష్ట్ర అధ్యక్షులు ఉషా కిరణ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: సామాజిక విద్య, రాజకీయవేత్త, ఆదివాసి /ఏకలవ్య మరియు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్ టి ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాయ్ ఉషాకిరణ్ తెలంగాణ "మహిళా సాధికారత అవార్డు 2025" కు ఎంపికైనట్లు యామిని స్టూడియో ఫౌండేషన్ చైర్మన్ శ యామిని కనకతార ప్రకటించారు. గడిచిన10 సంవత్సరాల కాలంలో వేలాది మంది మహిళ నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ అందించి, అదేవిధంగా ఆదివాసి సామాజిక సాంస్కృతిని కాపాడడానికి కృషి చేసినందుకు గాను వీరిని ఎంపిక చేసినట్లు తెలిపారు. తమ సంస్థ ప్రతి సంవత్సరం "ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే" సెలబ్రేషన్లలో భాగంగా 2025 సంవత్సరానికి గాను 15 మందిని "మహిళా సాధికారత సాధింప చేయడానికి కృషి చేసిన వారిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీన ఈ అవార్డులను రవీంద్రభారతిలో మహిళా మంత్రుల చేత అందింపజేయడానికి కృషి చేస్తున్నామన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం పేద కుటుంబాలకు ఒక వరం

### రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ మాదవ్



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ముఖ్య మంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా డివిజన్ ఎ రి ది లో ని హేమావతినగర్‌కు చెందిన రాం నర్సయ్య గౌడ్‌కు మెరుగైన చిక్సిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 38 వెయిల రూపాయల విలువ గల చెక్కును రాజ్యసభ సభ్యులు, సికింద్రాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష్యులు మందాడి అనీల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనే దేహంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అవకాశం ఉన్న ఇలాంటి పథకాల ఫలాలు లబ్ధిదారులకు త్వరతగతిన అందజేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. రామ్‌నర్సయ్య మాట్లాడుతూ నా పరిస్థితిని తెలిసుకొని ఇంత తొందరగా ఆర్థిక సహాయం లభించడంలో అనీల్ కుమార్ యాదవ్ చేసిన కృషిని ఎన్నటికి మరిచిపోలేనని పేర్కొంటు అనీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడల రవి గౌడ్, ఏ. యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల సత్కారాలు..



ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ :పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్కిల్ 16 డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉజ్వల సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్ర భారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారుతి దివాకర్ బాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మబీ.బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి పాల్గొన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ అంబర్ పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సంస్థ అధ్యక్షురాలు ఎం . లక్ష్మి తదితరు పాల్గొన్నారు. జర్నలిస్ట్ నూనె సతీష్ యాదవ్ కార్యక్రమాన్ని సమన్వయము చేసాడు.

## ఎన్ పి ఆర్ డి నేతకు జైసింహ పరామర్శ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: ఊపిరాడక తీవ్ర అస్వస్థతకు గురైన వికలాంగుల జాతీయ వేదిక ఇండియా వ్యవస్థాపకులు తుడుం రాజేందర్ ను ఆపరేషన్ అనంతరం శనివారం బీ ఆర్ ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ పరామర్శించారు. గాంధీ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి రాజేందర్ ను ఆయన ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, ముచ్చ కుర్తి ప్రభాకర్, పోతుల శ్రీకాంత్, వెంకటేష్, ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, ఆనంద్, వంశి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1,2,3 పరీక్ష ఫలితాలను వాయిదా వేయాలని నిరసన దీక్ష

## దీక్షకు వీహెచ్ పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ మద్దతు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ, ఎంఎస్ ఎఫ్ సంయుక్త ఆధ్వర్యం లో అల్వాల్ మండల కేంద్రంలో చేపట్టిన 4 వ రోజు రిలే నిరసన దీక్షకు వికలాంగుల హక్కుల పోరాటాసమితి (వీహెచ్ పీ ఎస్) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ మాదిగ మద్దతు తెలిపి శనివారం ఈ ధీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షను ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్ పీ జిల్లా ఇంచార్జి కేశపాగా రాం చందర్ మాదిగ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాంచందర్ మాదిగ మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ, ఎంఎస్ ఎఫ్ అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రూప్ 1,2,3 అన్ని ప్రభుత్వ ఫలితాలను వాయిదా వేయాలని పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టడం జరిగింద న్నారు. ఇందులో భాగంగానే అల్వాల్ కేంద్రం లో 4 వ రోజు దీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, పరీక్ష ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలుచేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ దీక్ష కార్య క్రమంలో వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్ మాదిగ,వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.సురేష్ కుమార్ షేక్. షబానా, జి.నర్సింహా, డి.మధుసూదన్ రెడ్డి, వై.రాము, కె.రేణుక, బి.లక్ష్మి, జి.శోభాచంద్ర, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి : భిక్షపతి యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందరికీ ఉచిత ప్రాథమిక విద్య అందే విధంగా చూడడం ప్రభుత్వం యొక్క ప్రాథమిక విధి 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్య తప్పనిసరి కానీ గవర్నమెంట్ పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేకపోవడం, టీచర్ల నియామకం జరగకపోవడం వంటి వివిధ కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

దీనినే అలుసుగా తీసుకొని ప్రవేట్ స్కూల్ యజమాన్యాలు ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాలలో ఫీజులను దండుకుంటూ ప్రాథమిక విద్యను ఒక వ్యాపార వస్తువుగా మార్చి వేయడం జరిగిందని అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కాలనీలలో బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, పాత గ్రామపంచాయతీ, కేటీఆర్ కాలనీ ఇలా అనేక కాలనీలలో గల్లికి ఒక స్కూలు, చీకటి గదులలో పర్మిషన్ లేని బిల్డింగ్లలో ఫైర్ సేఫ్టీ, ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపార వస్తువుగా నడిపిస్తూ ఉంటే పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలి అని సగటు తల్లిదండ్రులు ఆరాటపడుతున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన డిఇఓ, ఎంఈఓ కాసులకు కక్కుర్తి పడి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్పొరేషన్ లోని ప్రైవేట్ స్కూలు ఇస్తా రీతిగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అనుమతులు లేని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైమరీ ఉన్నత పాఠశాల పైన వెంటనే చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# గ్రంథాలయాల అభివృద్ధిపై సమీక్ష

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గ్రంథాలయాల అబివృద్ధిపై ఉమ్మడి 10జిల్లాల వారిగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు రియాజ్ వరుసగా సమీ క్షలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో శనివారం సమీక్ష నిర్వహించారు.హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులు 62మంది ఉన్నారు. ఉమ్మడి పది జిల్లాల్లో సుమారు 300మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు.హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 38మంది ఉన్నారు. ఉమ్మడి పది జిల్లాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 182మంది ఉన్నారు.2028సంవత్సరం వచ్చేనాటికి ఉమ్మడి పది జిల్లాల్లో రెగ్యులర్ ఉద్యోగులు దాదాపు పూర్తిగా రిటైర్మెంట్ అయ్యేప్రమాదం పొంచి ఉంది.1050 ఉద్యోగుల అవసరం గ్రంథాలయ సంస్థకు ఉంది. ఈ నేపథ్యంలో గ్రంథాలయ సంస్థను రక్షించుకునేందుకు ఉద్యోగుల నుండి తగు సూచనలు, సలహాలను ఈ సమీక్ష సమావేశాల్లో చర్చిస్తున్నట్లు అధ్యక్షులు రియాజ్ పేర్కొన్నారు. తక్షణమే లైబ్రరీ పోస్టుల భర్తీ, ఉద్యోగులకు నెలనెలా వేతనాలు అందివ్వడం, 010 పద్దుపై వేతనాలు ఇవ్వడం,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, స్వీపర్లను పర్మినెంట్ చేయడం,ఉద్యోగుల పదోన్నతలు.పెన్షనర్ల సమస్యల పరిష్కారం.. తదితర డిమాండ్లను ఉద్యోగులు తరచూ సంస్థ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. సమీక్షల అనంతరం సంస్థ తీసుకునే నిర్ణయాలతో గ్రంథాలయ సంస్థ సువర్ణయుగంలోకి అడుగిడుతుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావంతో గ్రంథాలయ సంస్థ పునర్వైభవానికి టీఆర్ఎస్ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పునాదులపై మరింత ముందుకు గ్రంథాలయ వ్యవస్థను తీసుకువచ్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తుందనే ఆశ ఉద్యోగుల్లో కన్పిస్తుంది!

# డివిజన్‌లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చేది దూరమైన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం జిహెచ్ఎంసి సరూర్నగర్, హయత్ నగర్ సర్కిల్ 3 కార్యాల యంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో భాగంగా ఆయన జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ ఆశాలత, డి ఈ కనకయ్య, ఏవి స్వప్న, టౌన్ ప్లానింగ్ టి పి ఎస్ అక్బర్, భాష అధికారులతో కలిసి డివిజన్ లోని ఆయా కాలనీలో మిగిలి ఉన్న పనులపై సమీక్ష చేశారు. టెండర్ ప్రాసెసింగ్ లో మిగిలి ఉన్న పనులను, కొన్ని సమస్యలతో ఉన్న పనులను టీవీ చేసి వెంటనే టెండర్ ప్రాసెసింగ్ చేయాలని, మిగిలిన పనులను తొందరగా పూర్తి చేయాలని సూచించారు. డివిజన్లోని సమస్యలను 100% పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఇందులో భాగంగానే రివ్యూ మీటింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పనులపై ప్రణాళికలు రూపొందించి అధికారులకు తెలిపిన వెంటనే బడ్జెట్ మంజూరు చేస్తున్నారు జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీ విలంబర్తి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సెన్సిటైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ జాయింట్ కమీషనర్ సి.రమేష్






సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనగర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పలు క్రిటికల్ అంబులెన్స్ పరేషన్ సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో పలువరు ఆసుపత్రి యాజమాన్యాలు,ప్రైవేట్ అంబులెన్స్ ఏజెన్సీలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మిస్ యూజ్ ఆఫ్ అంబులెన్స్లు ట్రాఫిక్ అండ్ సేఫ్ట్ రెగ్యూలేషన్స్లపై చర్చా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ జాయింట్ కమీషనర్ సి. రమేష్ మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్లు అత్యవసర పరిస్థితుల్లో సరియైన రీతిలో సైరన్ను ఉపయోగించాలని,అంబులెన్స్లు ప్రాణాప్రాయంలోనున్న రోగులను కాపాడడంలో కీలకపాత్రను పోషిస్తుంటాయని, కావున ఏవరుకూడ అంబులెన్స్ సేవలను దుర్వినియోగం చేయవద్దన్నారు. కొన్ని అంబులెన్స్ ఏలాంటి ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా,ఏలాంటి ట్యాక్స్లు చెల్లించకుండాకూడ తిరుగుతున్నాయని ఆయన తెలిపారు. నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్ ప్రసంగిస్తూ జంట నగరంలో సుమారు కోటి మేరకు వాహనాలు ఉన్నాయని,వాటిలో 6వేలవరకు అబులెన్స్లు ఉన్నాయని, ఇందులో పది శాతం అంబులెన్స్లు దుర్వినియోగం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అత్యవసరం లేకపోయిన అంబులెన్స్వారు సైరన్ను వాడుతున్నారని, ఇది మంచి పద్ధతికాదన్నారు. అంబులెన్స్ డ్రైవర్లు సైరన్ను కేవలం అత్యవసర పరిస్థితుల సమయంలోనే వాడాలని,అంబులెన్స్ ఏజెన్సీలు తమ డ్రైవర్లను బ్రీతింగ్ ఏనలైజర్ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.సి.పి.1 రాహుల్ హెగ్డ్,ట్రాఫిక్ డి.సి.పి.3 ఆర్.వేంకటేశ్వర్లు,ట్రాఫిక్ డి.సి.పి.2 ఎన్. ఆశోక్కుమార్,ట్రాఫిక్ అదనపు డి.సి.పి.1సి. వేణుగోపాల్, ఈఎంఆర్ఐ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్,గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ అంబులెన్స్ అసోసియేషన అధ్యక్షులు సురేష్తోపాటు నగర ట్రాఫిక్ పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

# పంటకు నీరులేక.. పశువులను మేపుతున్నారు

మహేశ్వరం,మేజర్న్యూస్(మార్చి15): వేసవి తాపానికి రైతులు విలవిల చేతికొచ్చిన పంటకు నీరు అందక పశువులను మేపుతున్నారని బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు శ్రావణ్ అన్నారు. శనివారం మహేశ్వరం మండల ఆకన్ పల్లి గ్రామంలో వరి పంటకు నీరు లేక రైతులు పశువునలు మేపుతున్నారు.ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 70 శాతం రైతుల పరిస్థితి ఇదే రాష్ట్ర ప్రభుత్వం తమ స్వలభాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఫసల్ బీమా యోజన పథకం అమలుచేసి ఉంటే రైతులకు ఊరటగా ఉండేది కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పథకాలను నీరుగారిస్తున్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: chatta bazaar hyderabad
O.S. No. 1028 of 2025
Between:
1) Estari Rohit Kumar S/o. Late Estari Ravinder Aged about 35 years, Occ: Business, R/o. Flat No.722, Block 3, Manasarovar Heights Phase 3 Manovikas Nagar, Secunderabad, Trimalagiri, Hyderabad, T.G.
2) Estari Rupasree D/o. Late Estari Ravinder W/o. Miryala Ajay Kumar, Aged about 32 years, Occ: Household, R/o. MIG 2-236, 9th Phase KPHB Colony, Kukatpally, Hyderabad, T.G. ...Plaintiffs
AND
1) Tahsildar, Balanagar Mandal, Hyderabad District, T.G.
2) All Concerned ...Defendants
To
All Concerned ...Defendant No.2
Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased the above suit is posed on 15.04.2025 at 10:30 AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.
// By the order of the court //
T. ALI MIRZA, M.A.,LL.B., Advocate
# 22-8-362, Darulshifa,
Hyderabad, T.S.
Cell No.9849097653

# 24 గంటల్లోనే రెండో గిన్నిస్ ప్రపంచ రికార్డు

## యూట్యూబ్‌లో 24 గంటల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పాఠానికి అత్యధిక వ్యూలు









హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ నగరానికి చెందిన ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్-ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్.. బ్రహ్మకుమారీస్‌తో కలిసి యూట్యూబ్ లో సరికొత్త రికార్డు నెలకొల్పాయి.ఇది 24 గంటల్లో రెండో గిన్నిస్ ప్రపంచ రికార్డు కావడం విశేషం. యూట్యూబ్‌లో 24గంటల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పాఠానికి అత్యధిక వ్యూలు అనే అంశానికి ఈ రికార్డు వచ్చింది.గిన్నిస్ ప్రపంచ రికార్డు బహూకరణను ప్రపంచవ్యాప్తంగా 6,218 మంది యూట్యూబ్‌లో చూసి,ప్రయోజనం పొందారు.కిమ్స్ ఆస్పత్రిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ (జిడబ్ల్యుఆర్)ను సమర్పించిన ఈ ఈవెంట్ ఆసియా పసిఫిక్ జడ్జి రిషి నాథ్ 40 నిమిషాలకు పైగా స్పష్టమైన ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డాక్టర్ రఘురామ్ ను అభినందించారు. ఆన్ సైట్‌లో “అతిపెద్ద రొమ్ము క్యాన్సర్ అవగాహన పాఠం” కొన్ని రోజుల క్రితం డాక్టర్ రఘు రామ్ సాధించిన మరొక గిన్నిస్ వరల్డ్ రికార్డ్.ఇక్కడ రొమ్ము క్యాన్సర్ లో ఉండే వివిధ అంశాల గురించి సులభంగా అర్థం చేసుకునేలా రికార్డు స్థాయిలో 5,020 మందికి సాధికారత కల్పించారు. మొత్తం గా 24 గంటల్లోనే 11 వేల మందికి పైగా ఈ మెగా ఎవేర్ నెస్ డ్రైవ్ ద్వారా లబ్ధి పొందారు. ప్రముఖ సర్జన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,హైదరాబాద్‌కు చెందిన కిమ్స్-ఉషా లక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పి.రఘురామ్ అవగాహన పాఠాన్ని నిర్వహించారు. గిన్నిస్ ప్రపంచ రికార్డు ప్రజంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ,ప్రముఖ సర్జన్,పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ పి. రఘురామ్ 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 24గంటల్లో 11 వేల మందికి రొమ్ముక్యాన్సర్ పై అవగాహన కల్పించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి రెండు రికార్డులు సాధించడం అభినందనీయం. కిమ్స్ ఆస్పత్రిలోని ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్, కిమ్స్-ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ కిరీటంలో, బ్రహ్మకుమారీస్ కిరీటంలో కూడా ఈ ఘనత ఒక ఆణిముత్యం. ప్రతి సంవత్సరం 200,000 కొత్త కేసులు రొమ్ము క్యాన్సర్ కేసులు నిర్ధారణ అవుతున్నాయి. సంవత్సరానికి లక్ష మరణాలు సంభవిస్తున్నాయి, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయిన ప్రతి ఇద్దరు మహిళల్లో ఒకరు భారతదేశంలోనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ రఘు రామ్ గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకమైన రొమ్ము క్యాన్సర్ ప్రచారం చేస్తున్నారు. అనేక వినూత్న కార్యక్రమాల ద్వారా రొమ్ము కేన్సర్ ను ముందుగానే గుర్తించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 4000 గ్రామాల్లో పెద్ద ఎత్తున జనాభా ఆధారిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంతో సహా డాక్టర్ రఘు రామ్ చేపట్టిన అనేక కార్యక్రమాలు ఈ ప్రాంతంలో అనేక మంది ప్రాణాలను కాపాడటానికి బాటలు వేశాయి. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ సంరక్షణను సమూలంగా మార్చిన అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించడంతో పాటు రొమ్ము క్యాన్సర్, ఇతర రొమ్ము ఆరోగ్య సమస్యల నిర్వహణకు అంకితమైన సర్జన్‌గా డాక్టర్ రఘు రామ్ చేసిన మార్గదర్శక కృషిని అభినందించారు.

# డిజిటల్ మీడియా వ్యాప్తితో... సంక్షోభంలో జర్నలిజం...

▶▶ ఏషియన్ జర్నలిజం కళాశాల అసోసియేట్ డీన్ మోహన్ రామమూర్తి, ▶▶ ఏఐ రాకతో సంక్షోభంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ▶▶ ప్రభుత్వాల తప్పిదాలను ఎదిరించే స్వేచ్ఛ, ధైర్యం సంపాదకులకు లేదు : అంబేద్కర్ వర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి ▶▶ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నార్ల 29వ స్మారకోపన్యాసం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డిజిటల్ మీడియా వ్యాప్తితో ప్రస్తుతం వన్ వే కమ్యూనికేషన్ వ్యవస్థగా మారుతుందని, ఇది ప్రింట్ మీడియా, ఆదాయాన్ని, వార్తలు చదివే వాళ్ళ సంఖ్యను, పత్రికలు చదవాలి అనే కుతూహలాన్ని తగ్గించిందని ఏషియన్ జర్నలిజం కళాశాల (చెన్నై)అసోసియేట్ డీన్ మోహన్ రామమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం డా బీ. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రముఖ పాత్రికేయులు, సంపాదకులు స్వర్గీయ నార్ల వెంకటేశ్వర రావు జయంతి సందర్భంగా నార్ల స్మారకోపాన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మోహన్ రామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని “కృత్రిమ మేధస్సు యుగంలో జర్నలిజం భవిష్యత్” అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ, డిజిటల్ మీడియా, ఏఐ రాకతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్త పర్చారు. జర్నలిజంలో కృత్రిమ మేధస్సు కొంత వరకే ఉపయోగపడుతోందని, కాగా ఎంత మేరకు వాడాలో అంతే వాడితో బాగుంటుందని, మోతాదుకు మించి వాడితే ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించారు. టెక్నాలజీ అనేదీ సమాచారాన్ని వేగంగా సేకరించడం, విశ్లేషించడం, మీడియా సంస్థలకు త్వరగా పంపడానికి ఆయా వార్తలు ప్రచురించడంలో సహాయపడుతుందని, వేగంగా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. డిజిటల్ మీడియా, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఇప్పటికే ఇబ్బందులు ఉన్నాయని, భవిష్యత్లో ఇవి ఏ విధమైన ఫలితాలను అందిస్తాయో ఇంకాస్త సమయం వేచి చూడాలన్నారు.డిజిటల్ మీడియా వ్యాప్తి చెందాక విలువైన సమాచారం కంటే తప్పుడు సమాచారమే ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి మీడియా సంస్థలను పెట్టి, వాళ్ళు వ్యాపారమే చేస్తారు తప్పితే సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వాలను ప్రశ్నించేలా వార్తలు అందించలేరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఘంటా






చక్రపాణి మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితిలో నార్ల లాంటి పాత్రికేయులు సమాజానికి చాలా అవసరం అన్నారు.ప్రస్తుత కాలంలో నార్ల లాంటి పాత్రికేయుల సమాజానికి అవసరమన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎదిరించే స్వేచ్ఛ, ధైర్యం ప్రస్తుత సంపాదకులకు లేదని, మీడియా సంస్థలు ఎక్కువ శాతం పెట్టుబడిదారుల చేతుల్లో, లేదంటే రాజకీయ నాయకుల చేతుల్లోకి వేల్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## అభ్యుదయ రచయిత పెనుగొండ అరసం జెండా - ఎస్వీ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :అభ్యుదయ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణ అరసం జెండా అని ప్రముఖ అభ్యుదయ రచయిత,తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఎస్వీ సత్యనారాయణ అన్నారు.

శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఏర్పాటు చేసిన పెనుగొండ సన్మాన సభకు ఎస్వీ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈసభలో పెనుగొండ లక్ష్మీనారాయణను శాలువా, మెమెంటో, గజమాలతో అరసం నేతలు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎస్వీ మాట్లాడుతూ పెనుగొండ లక్ష్మీనారాయణ అనేక దశాబ్దాలుగా అభ్యదయ సాహిత్యోద్యమ విస్తృతికి ఇతోధిక కృషి చేస్తున్నరని అన్నారు.అరసం జాతీయ అధ్యక్షుడుగా పనిచేస్తూనే అనేక విమర్శ గ్రంథాలు రాశారని,ఆయన రాసిన దీపిక విమర్శ గ్రంథానికి అవార్డు రావడం అభినందనీయమని అన్నారు.నవచేతన పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు,ప్రముఖ రచయిత డా.ఏటుకూరి ప్రసాద్ బీమాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డిబీసభలో ప్రముఖ సినీగీత రచయిత సుద్దాల అశోక్ తేజ,తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్,తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్,అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ,విశాలాంధ్ర ఎడిటర్ ఆర్వీ రామారావు,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ,తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి బాలాచారి,అరసం అధ్యక్షులు పల్లేరు వీరస్వామి,కోయి కోటేశ్వర రావు,అరసం కార్యనిర్వహక కార్యదర్శి కెవిఎల్,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా,అరసం నగర్ కార్యదర్శి చంద్రమోహన్ గౌడ్,తిరుపాల్ తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా పల్లేరు వీరస్వామి రాసిన వీక్షణం పుస్తకం ఆవిష్కరించారు.

## ఘనంగా పూలపల్లి జగదీష్ యాదవ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ సీనియర్ నేత, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, సంతోషిమానగర్ కాలనీ అధ్య క్షుడు పూలపల్లి జగదీష్ యాదవ్ జన్మదిన వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఉదయ మే ఆయన కుటుంబ సభ్యులు, మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తో పాటు బంధుమి త్రులు జగధీష్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకులు, ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు ఆయనను కలిసి శు భాకాం క్షలు తెలిపారు. పలువురు ఫోన్ చేసి శుభా కాంక్షలు తెలియజేయగా, మరి కొందరు సోషల్ మీడియా ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందచేశారు. అదే విధంగా బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐల య్య ఆధ్వర్యంలో బీసీ సంఘం కార్యాల యంలో నిర్వహించిన వేడుకలో జగధీష్ యాదవ్ ను పలువురు నాయకులు కలిసి పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జోగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సినీగీత రచయిత మౌనశ్రీమల్లిక్ 'మంటల స్నానం' కవిత్వం ఆవిష్కరణ నేడు..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ, ఉదయ సాహితీ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో నేడు ఆదివారం మార్చి16న సా. 5గంటలకు నిర్వహిస్తున్నారు.ప్రముఖ సినీగీత రచయిత మౌనశ్రీమల్లిక్ రచించిన 'మంటల స్నానం' కవిత్వం పుస్తకఆవిష్కరణసభ నిర్వహిస్తున్నారు. సినీగీత రచయిత సుద్దాల అశోక్‌తేజ సభకు అధ్యక్షత వహిస్తారు. కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య డాక్టర్.ఎన్.గోపి గ్రంథావిష్కరణ చేస్తారు.డా.మామిడి హరిక్రిష్ణ, దాస్యం సేనాధిపతి, బైసదేవదాసు,నెల్లుట్ల రమాదేవి, డి.శ్రీనివాసరాజు(మౌనశ్రీ మిత్రుడు,సినిమారంగం), మూర్తిశ్రీదేవి (ఉదయసాహితీ)–అతిథులుగా పాల్గొంటున్నారు.మౌనశ్రీ మిత్రుడు డి.శ్రీనివాస రాజుకు పుస్తకాన్ని కవి మౌనశ్రీ అంకితమివ్వడం విశేషంగా చెప్పవచ్చు.“నీ స్నేహం మంచుపూల వర్షం.నీ సుగుణం గునుగుపూల శోభితం.నీ పలకరింపు సుగంధాల చిలకరింపు. నువ్వు ఈ జనసంద్రాన్ని చిలికితే దొరికిన ఆణిముత్యానివి.ప్రియమిత్రుడు డి.శ్రీనివాసరాజుకు అచంచల అభిమానానికి”ఈ కవిత్వాన్ని అంకితం చేస్తున్నట్లు మౌనశ్రీ మల్లిక్ పుస్తకంలో మిత్రుడుపై తనప్రేమను చాటుకున్నారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలకు భగ్గుమన్న 'బీఆర్ఎస్'

▶▶ మల్కాజిగిరిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

▶▶ బీఆర్ఎస్ నాయకులు అరెస్ట్, స్వంత పూచీకత్తుపై విడుదల










మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణు లు భగ్గుమన్నాయి. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మల్కాజిగిరి చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాక, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పై, సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక, అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేతల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర రైతులు, ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తే జగదీష్ రెడ్డిని అకారణంగా సభ నుంచి సస్పెండ్ చేశారని, ప్రతి పక్ష నేతలు ప్రజా సమస్యలను ఎలుగెత్తితే సస్పెండ్ చేస్తారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఒకసారి

ప్రజలు మీకు అధికారం ఇచ్చారు.మంచిగా పాలించండి.. ప్రజా సంక్షేమానికి కృషి చేయా లని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహోర్నిశలు తపించి, రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని తులనాడే విధంగా మాట్లాడడం తగదన్నారు. కేసీఆర్ ను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సభ్య సమాజం సహించబోదన్నారు. ఈ విధంగా వ్యక్తిగత దూషణలతో రాజకీయం చేయడం తగదని ఎమ్మెల్యే హితవు పలికారు. బీఆర్ఎ స్ కార్పొరేటర్ లు, తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 10 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి, రాష్ట్రాన్ని సశ్య శ్యామలంగా చేసిన కేసీఆర్ పై, సీఎ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్య లు గర్హనీయమన్నారు. పొద్దున లేచింది మొదలు కేసీఆర్ ను, వారి కుటుంబాన్ని తిట్ట డమే లక్ష్యంగా పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలోనే లక్ష 50 వేలు కోట్లు అప్పులు చేసి, జేబులు నింపుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఇక ముందు ఇదే విధంగా కేసీఆర్ పై అవాకులు చవాకులు మాట్లాడితే తెలంగాణ ప్రజలే బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావును కోరుకునే విధంగా ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నా రని, తెలంగాణ ఆస్తిత్వాన్ని దెబ్బతీసే విధం గా మాట్లాడటాన్ని వారు తీవ్రంగా ఖండించా రు. మరో మారు ఇదే విధంగా కేసీఆర్ ను, తెలంగాణ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడితే తగిన విధంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మీ అహంకారాన్ని దించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను మల్కాజిగిరి పోలీసులు అడ్డుకుని స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచి కత్తిపై వారిని విడు దల చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత రాముయాదవ్, జేఏసీ నేత వెంకన్న, తెలంగాణ ఉద్యమకారులు రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, ఏకే మురుగేష్, ఖలీల్, భాగ్యానందరావు, మహ్మ ద్ ఉస్మాన్, నాయకులు జగదీష్ గౌడ్,మేకల రాముయాదవ్, ఇబ్రహీం, ఉషారాణి,ఆది నారాయణ,జోగు శ్రీనివాస్, బుద్ధి నర్సింగ్ రావు, చిన్నయాదవ్, నర్సింగ్ రావు, బైరు అనిల్, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాములు, శోభ, రాధిక, ఉపేందర్, బాబురావు, శివ గౌడ్, సాయిగౌడ్, మల్లేష్ యాదవ్, శంకర్, సుమన్, నవాబ్, మారుతి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## బుద్ధనగర్ వాసులకు మాజీ మంత్రి భరోసా



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని బుద్ధనగర్ వాసుల స్థానిక సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసానిచ్చారు. శనివారం బుద్ధనగర్ పర్యటనలో భాగంగా స్థానికులతో మాట్లాడారు.వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నివాసితుల వినతి మేరకు ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అదే విధంగా స్తంభాలపై ఎక్కువ కేబుల్స్ లేకుండా తొలగించాలని సూచించారు.బస్తీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు.కమ్యూనిటీ హాల్ కు సత్వరమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని,అవసరమైన మరమ్మతులు చేయాలని విద్యుత్,మున్సిపల్ అధికారులకు స్పష్టం చేశారు.వర్షాకాలం ముంపు సమస్య తలెత్తకుండా రిలయన్స్ గల్లీ నాలాకు అనుసంధానిస్తూ పైపులైను నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తామెల్లప్పుడూ ముందుంటామన్నారు.వారికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,జిహెచ్ఎంసీ డీసీ రజనీకాంత్,డీఈ వాసుదేవ రెడ్డి,జలమండలి జీఎం హరిశంకర్,విద్యుత్ ఏఈ మౌనిక,స్ట్రీట్ లైట్ ఏఈ సుష్మ,ఏఎంఓహెచ్ చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి మన్సూర్,బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణికుమార్,నాయకులు నాయకులు ప్రవీణ్ రెడ్డి,గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ,బలరాం,పీయూష్ గుప్తా,గుడిగే శ్రీనివాస్ యాదవ్,వనం శ్రీనివాస్,బాసా లక్ష్మి, బస్తీ అధ్యక్షుడు బాజీబాబా,వినోద్, అనిల్,కృష్ణ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డిఎలఎఫ్ వద్ద అక్రమ నిర్మాణాలు కూల్చివేత




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలపై సీరియస్ యాక్షన్ మొదలు పెట్టారు. శనివారం గచ్చిబౌలిలో అక్రమనిర్మాణాలను.. ఫుడ్ కోర్టులను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. డిఎల్ఎఫ్ వద్ద అనుమతులు లేకుండా కొందరు కమర్షియల్ షెడ్స్ నిర్మించారు.స్థానికుల ఫిర్యాదులతో జీహెచ్ఎంసీ అధికారులు గతంలో పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయినా సదరు నిర్మాణదారులు స్పందించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

# రాచ కాలువను సర్వే చేయండి

▶▶ అధికారులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సమావేశం

▶▶ రాచకాలువను పునరుద్ధరించాలి

▶▶ వరద నీరు కాలువల గుండా చెరువుల్లోకి చేరాలి

▶▶ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారీ వర్షాలు కురిసిన సమయంలో వరద నీరు సాఫీగా వెల్లడానికి, కాలువల ద్వారా నీరు చేరి చెరువులు నీటితో కలలాడి పంట పొలాలకు నిరందించేందుకు నిజాం కాలం నాటి నుండి ఉన్న రాచకాలువలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి రాచకాలువ సాహెబ్‌నగర్ రెవిన్యూ ప్రాంతంలో కబ్జాకు గురైందని రాచకాలువను సర్వే చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన కార్యాలయంలో హయత్‌నగర్ ఎంఆర్ఓ, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చే సి రాచకాలువ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్పందించిన అధికారులు వారం రోజుల్లో సర్వే పూర్తి చేస్తామని తెలపడంతో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాచకాలువ రాచకాలువ నిజాం కాలువలో తుర్కయంజాల్ మాసాబ్ చెరువు నుండి హయత్‌నగర్ కుమ్మరి కుంట వరకు రైతుల పొలాలకు నీరు ఇవ్వడానికి నిర్మించింది. ఈ కాలువ తుర్కయంజాల్, ఇంజాపూర్, సాహెబ్‌నగర్ కలాన్, హయత్‌నగర్ గ్రామాల మీదుగా ప్రవహిస్తుందని తెలిపారు. ఇట్టి రాచకాలువ సాహెబ్‌నగర్ కలాన్, హయత్‌నగర్ లోని పలు చోట్ల కబ్జాకు గురైందని, కాలువ పక్కన నేడు పెద్ద పెద్ద బహుళ అంతస్తులు, గ్రామ పంచాయితీ వెంచర్లు, వెలిసి కొన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కాలువను తమ వెంచర్‌లో కలిపేసుకున్నారు. 2020-21లో ఈ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు నీరు పోయేదారిలేక అనేక కాలనీలు ముంపుకు గురయ్యాయని, భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా రాచకాలువ పక్కన ఉన్న కాలనీలు ముంపునకు గురి కాకుండా ఉండాలంటే వరద నీరు ఈ కాలువ గుండా ప్రవహించి చెరువులోకి చేరాలి. ఇట్టి కాలువను సాహెబ్‌నగర్ కలాన్, హయత్‌నగర్ గ్రామాల్లో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి ఇట్టి రాచకాలువను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బారాస అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, హయత్‌నగర్ ఎమ్మార్వో జానకి, ఇరిగేషన్ డి.ఈ శుక్లజ, ఏ.ఈ సతీష్, సర్వేయర్ జ్యోతి, పలు కాలనీల వాసులు గాయత్రినగర్ ఫేస్ -4 అధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, క్రిస్టల్ విల్లాస్ అధ్యక్షులు సత్యనారాయణ, గాయత్రినగర్ ఫేస్ - అధ్యక్షులు రాజుగౌడ్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
అల్వాల్, ఉప్పల్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి

**- క్రికెట్ ను వ్యాపారమయం చేస్తున్న ఐపీఎల్‌ను రద్దు చేయాలి - ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆర్. తిరుమలై రామన్**




హైదరాబాద్,మేజర్ న్యూస్: యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని,క్రికెట్ ను వ్యాపార మయం చేస్తున్న ఐపీఎల్ ను రద్దు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు.శనివారం ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్ లో మూడవ రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మూడవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై మాట్లాడుతూ, క్రికెట్ ను వ్యాపారమయం చేస్తున్న ఐపీఎల్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేవలం డబ్బులు ఉన్న బడా వ్యక్తులకు మాత్రమే అవకాశాలు వచ్చేలా ఉన్న వ్యవస్థను రూపుమాపాలని,ఏఐవైఎఫ్ సంఘం ద్వారా క్రీడాకారుల సమస్యలపై పోరాటాలు సల్పిస్తామని వారు అన్నారు. బీసీసీఐ అంటే ప్రధాన మంత్రి, ప్రభుత్వం కాదని కేవలం క్రీడాకారులను తయారు చేసి, క్రీడల నిర్వహణ చేయడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. కానీ, బీసీసీఐ క్రీడల అభివృద్ధి కన్నా ధన దోపిడీకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలు తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని,ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, సీపీఐ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు లెనిన్ ,డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు,విజయ్,మహేష్, తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తన రెండో స్టోర్‌తో... 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా జువెల్లరీ విస్తరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రీమియం ఆభరణాల బ్రాండ్. దక్షిణ భారతదేశంలో తన విస్తరణను వేగవంతం చేస్తుంది. అందులో భాగంగా కొంపల్లిలో రెండో దుకాణాన్ని శనివారం ప్రారంభించింది. మొదటి దుకాణం కొండాపూర్లో ఏర్పాటు చేసింది. ఈ ప్రారంభం జాతీయ ప్రయాణంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో మరిన్ని దుకాణాలను ప్రారంభించాలన్న ప్రణాళికలతో ఉంది. ఈ విస్తరణ ఫైనాన్షియల్ ఇయర్ 2026 నాటికి దేశవ్యాప్తంగా 100 స్టోర్లను ఏర్పాటు చేయాలనే ఇంద్రియా ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది.

హైదరాబాద్ చాలా కాలంగా అద్భుతమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉంది, జూలైలో ప్రారంభమైనప్పటి నుండి, ఇంద్రియా దేశవ్యాప్తంగా తన ఉనికిని వేగంగా విస్తరించింది. వీటిలో ఢిల్లీలో ఐదు, ముంబై, అహ్మదాబాద్, జైపూర్ మరియు పూణేలలో రెండు, ఇండోర్, సూరత్లలో ఒక్కొక్కటి ఉన్నాయి. హైదరాబాద్‌లో ఈ స్టోర్ ప్రారంభంతో, ఇంద్రియా తన జాతీయ మార్కెట్టును మరింత బలోపేతం చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఉన్న చక్కటి ఆభరణాల వారసత్వాన్ని గౌరవిస్తూ, ఇంద్రియా ఈ విస్తరణ ద్వారా ప్రాంతీయ వినియోగదారుల అభిరుచులను తీర్చడానికి కీలక అడుగు వేస్తోంది.

15,000కి పైగా క్యూరేటెడ్ ఆభరణాలు మరియు 5,000కి పైగా ప్రత్యేకమైన డిజైన్లతో, ఇంద్రియా ఆభరణాల ప్రేమికులకు విస్తృతమైన మరియు అత్యుత్తమ ఎంపికను అందిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ప్రారంభంతో, ఇంద్రియా నగరంలోని ఆభరణాల ప్రేమికులకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మారడానికి సిద్ధంగా ఉంది, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తోంది. ఈ విస్తరణ, అద్భుతమైన నైపుణ్యం మరియు అనుకూలమైన సేవలను విస్తృత ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే బ్రాండ్ దృష్టికి మరో ముందడుగుగా నిలుస్తుంది.

ఈ సందర్భంగా ఇంద్రియా సీఈవో సందీప్ కోహ్లీ మాట్లాడుతూ, "ఆభరణాలు ఇకపై కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన స్టేట్‌మెంట్‌గా మారనున్నాయి. ఇంద్రియాలో, మా ప్రత్యేకత స్పష్టమైన వ్యత్యాసంతో కూడిన డిజైన్లు, వ్యక్తిగతీకరించిన సేవలు మరియు ప్రామాణికమైన ప్రాంతీయ ప్రభావాల సమ్మేళనంతో రూపొందించబడుతాయి.



హైదరాబాద్, దాని సంపన్న సాంస్కృతిక వారసత్వం మరియు చక్కటి ఆభరణాల పట్ల లోతైన అభిరుచితో, ఈ విస్తరణకు అనువైన నగరంగా నిలిచింది. దక్షిణ భారతదేశంలో మా ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఈ సమయంలో, ఇంద్రియా యొక్క సిగ్నేచర్ హస్తకళను ఈ శక్తివంతమైన మార్కెట్‌కు అందించడానికి మేము ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాము," అని అన్నారు.

అందమైన ఆభరణాల ప్రేమలో మునిగే నగరానికి సాక్ష్యంగా నిలవండి. ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క లక్షణం అయిన విశ్వాసాన్ని ఆభరణాల రూపంలో అనుభవించండి, హైదరాబాద్‌లో మొదటి ఇంద్రియా దుకాణంతో ఇది మరింత వెలుగొందుతోంది.

ఇంద్రియా గురించి

ఇంద్రియా, ఆదిత్య బిర్లా గ్రూప్ నుండి ఆభరణాల బ్రాండ్, జూలై 2024లో ప్రారంభించబడింది. 'వివాహాలకు మాత్రమే కాకుండా, ఇంద్రియా ఆభరణాలను వ్యక్తిగత గౌరవం మరియు కళాత్మకత యొక్క ప్రతిరూపంగా మార్చుతుంది, అన్ని సందర్భాలకు సరిపోయే గమ్యస్థానంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్: ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్చి 13న ఓ వ్యక్తి రాధాకృష్ణనగర్ లోని కిరాణ షాప్ ముందు అచేతన స్థితిలో పడి ఉన్నాడు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సనత్ నగర్ పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించారు.సుమారు 50 సంవత్సరాల వయసున్న ఆ వ్యక్తి మరణించినట్లుగా నిర్ధారించుకొని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు.సంబంధిత వ్యక్తి వివరాలు తెలిసిన వారు సనత్ నగర్ పోలీసులకు నేరుగా కానీ,సెల్ ఫోన్ నెంబర్లు 8712510038, 8331013246, 9490617132 లలో గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

# హాపీ బర్త్ డే ఎమ్మెల్యే గారు

**- ఘనంగా ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు- ఎమ్మెల్యే అందరివాడు**

జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(. మార్చి.15):

జిల్లేడు– చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు షాద్ నగర్ లో నీ ఎమ్మెలే కాంప్ అపిస్లో శని వారం నాడు ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు. గుంజల్ పహాడ్ ఎక్స్ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. కోరుకుంటూ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమములో షాద్ నగర్ బి సి సెల్ తాలూకా అధ్యక్షుడు నైనోని పల్లి చెంద్రశేకార్. అన్వర్ పాషా. జిల్లేడు ఏల్లేశ్వర్. బెక్కం శేశిదర్. బెక్కమ్ గిరిధర్ గోపాల్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిమరెడ్డు. బాలరాజు. రాజు పద్మారము నర్సింహులు. జిల్లేడు బాలయ్య మసుల సత్యయ్యా కసులబాడ్ పాపయ్య. ధీమా రాజేష్. ఇంద్రా నగర్ శేకర్ . తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన




శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 15 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో శనివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో అశ్విని, హర్షిత రెడ్డి, ఐక్యత వర్మ , శ్రీ సాయి రామ్ భరతనాట్య ప్రదర్శన ప్రదర్శించారు. సందర్భంగా పుష్పాంజలి, వినాయక కౌతం, నటేశ కౌతం, బ్రహ్మనంది కౌత్వం, హంసానందిని జతిస్వరం, పరిపాహి శ్రీ చాముండేశ్వరి దేవి కృతి ,పదం, శృంగార లహరి, సురిటీ తిల్లాన ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన జైన్ సంఘం ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్‌న్యూస్ఃసికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌నుంచి నేరుగా గుజరాత్‌లోని భుజ్,గాంధీ థామ్‌వరకు నేరుగా రైలును నడిపేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ శనివారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని రాంకోఠిలోని కచ్ భవన్‌లో,ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ కార్యదర్శి రిధేష్ జాగిర్దార్,శ్రీకచ్చి మిత్ర మండల్ హైదరాబాద్ అధ్యక్షులు సుశీల్ కపాడియా,కార్యదర్శి పంకజ్ సాల్వా,జాయింట్ సెక్రెటరి లహెర్‌చంద్ లోడయా,ఆల్ ఇండియా జైన్ మైనార్టీ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ దినేష్ గోసర్,యోగేష్ గోసర్,అనీష్ ఛేడా,కౌశిక్ మైశేరిప్రదీప్ సంఘ్వీ, తదితరుల ప్రతినిధి బృందంకల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి, మీరందరు ఢిల్లీకివస్తే,కేంద్ర రైల్వే మంత్రినికల్సి మీ సమస్యను పరిష్కరించేందుకు త నవంతు సహకారం అందజేస్తానని తగిన హామీ ఇచ్చారు.

# మ్యాట్రిమోనియల్ పేరిట అమాయకులను నిండా మోసగించిన ఘరానా నిందితుడి అరెస్టు



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః మ్యాట్రిమోనియల్ పేరిట అమాయకులను నిండా మోసగించి తప్పించుకుని తిరుగుతున్న పేరుమోసిన ఘరనా మోసగాడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసినట్లు జూబ్లీహిల్స్ డివిజన్ ఏ.సి.పి. పి.వెంకటగిరి తెలిపారు. ఇతనిమీద తెలంగాణ రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల్లోకూడ పలువురిని మోసగించిన కేసులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....రాజమండ్రి ప్రాంతానికి చెందిన జొగడ వంశీకృష్ణ అలియాస్ హర్ష చెరుకురి(33),ఇతను ఛీటింగ్,వ్యాపారవేత్త,ఐ.టి. ప్రొఫెషనల్,బ్లాక్ మెయిలింగ్,ఇంపర్సనేషన్,ఫైనాన్షియల్ మోసాలకు పాల్పడుతూ అమాయకు నిండా మోసగిస్తున్నాడు. ఇతను ప్రధానంగా మహిళలకు మ్యాట్రిమోనియల్ వెబ్‌సైడ్‌ను,సోషల్ మీడియాను ప్రధాన అస్త్రంగా చేసుకుని నిండా మోసాలకు పాల్పడుతున్నాడు. ఫేక్ ఐడెంటిటీ సృష్టించి,షాదీ డాట్‌కామ్,ఇన్‌స్టాగ్రామ్,ఫెస్‌బుక్‌లద్వారా అమాయకులను నిండా మోసగించి,ఆర్థిక నేరాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఘరానా మోసగాడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఇతనిమీద మొత్తం 20 కేసులు నమోదు అయినట్లు ఏ.సి.పి. తెలిపారు.